Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 152 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 23 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఇస్రో నుంచి మరో రాకెట్ ప్రయోగం.. ముహూర్తం ఫిక్స్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద LVM3 M6 బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54 గంటలకి LVM3 M6 బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించను న్నారు. LVM3 M6 బాహుబలి రాకెట్ ఎత్తు – 43.5 మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15 నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ – 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన AST స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ – 2 శాటిలైట్ పనిచేయ నుంది. LVM33 రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయ వంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ –3 ప్రయోగానికి LVM33 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. LVM3 M6 ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయో గాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో CSF జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

## వీఎంఆర్డీఏలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి రద్దు.. టెన్షన్ టెన్షన్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. సోమవారం చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీలో జాయినింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆ పార్టీ దరఖాస్తు చేసుకుంది. ఇందు కోసం వీఎంఆర్డీఏ అధికారులు కళ్లు మూసుకుని మరీ వైసీపీకి అనుమతి ఇచ్చారు. ఎరీనాలో వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు వారి నుంచి వీఎంఆర్డీఏ రూ.71,300 ఫీజు కూడా కట్టించుకుంది. అయితే చిల్డ్రన్స్ ఎరినాలో పార్టీ కార్యక్రమం నిర్వహించడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వీఎంఆర్డీ అధికారులు నాలుక కరుచుకున్న పరిస్థితి. వెంటనే తమ తప్పును తెలుసుకున్న అధికారులు.. చివరి నిమి షంలో అనుమతి లేదని వైసీపీకి తేల్చి చెప్పారు. అంతేకాకుండా ఎవరినీ లోపలికి రానివ్వకుండా వీఎం ఆర్డీఏ సిబ్బంది అడ్డు కుంది. అయితే అప్పటికే వైసీపీ పార్టీ నేతలు, శ్రేణులు వీఎంఆర్డీఏ వద్దకు చేరుకున్నారు. లోపలికి అనుమతించక పోవడంతో గేటు ముందే ఉండిపోయారు. నిన్నటి నుంచి చిల్డ్రన్స్ థియేటర్లో,



బయట వైసీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నప్పుడు అధికా రులు కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తమ దగ్గర రూ.71,300 ఫీజులు తీసుకొని.. ఇప్పుడు అనుమతి లేదనడం ఎంత వరకు న్యాయం అంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఎంఆర్డీఏ గేటు వద్ద భారీగా వైసీపీ శ్రేణులు చేరుకున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మేం అలా చేస్తే మీరు రోడ్డు మీద తిరుగుతారా?.. వైసీపీకి అనిత స్ట్రాంగ్ కౌంటర్



**ప్రకాశం, (రాజధాని వార్తలు):** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. వైసీపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లా డుతూ.. వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మేక తలలు నరికి రక్తాభిషేకాలు చేయిస్తూ నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం పోలీసులకు ఒక ఎత్తైతే... రౌడీ మూకలను కంట్రోల్ చేయటం సవాలుగా మారిందని అన్నారు. పీపీపీ విధానంలో భాగస్వామ్యమైన వారిని అరెస్టు చేస్తామని జగన్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నార న్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని... రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. గతంలో గంజాయి హబ్‌గా ఉన్న ఏపీని గంజాయిరహితంగా మార్చేందుకు ఈగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వద్దని గత ప్రభుత్వంలో ఏ ఒక్క కార్యక్రమానికైనా జగన్ హాజరయ్యారా అని ప్రశ్నించారు. గంజాయి సాగుని జీరోకు తీసుకు వచ్చామని తెలపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా పట్టుకుని కేసులు పెడుతున్నామన్నారు. రౌడీమూకల ఆటలు కూడా కట్టడి చేస్తా మని వెల్లడించారు. వైసీపీ నాయకులు ఎవరిపైనా తాము కక్షలు పెట్టుకోలేదని.. తాము కక్ష సాధింపుకు పాల్పడితే వైసీపీ నాయ కులు రోడ్డుపై తిరుగుతారా అని నిలదీశారు. బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని హెూంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

## స్పెషల్‌గా 'క్వాంటం టాక్'.. హాజరు కానున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, (రాజధాని వార్తలు):** క్వాంటం టాక్' కార్యక్రమం సోమవారం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. వేల మంది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో సీఎం 'క్వాంటం టాక్'లో మాట్లాడనున్నారు. మంగళవారం ఉదయం 9:30 గంటలకు ఆన్ లైన్ ద్వారా విద్యార్థులతో మాట్లాడనున్నారు సీఎం. దేశంలోనే తొలిసారి అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్య కల్పనకు శ్రీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఏపీలో తొలిసారి క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఇప్పటికే ఈ రెండు సంస్థలతో ఒప్పందం చేసుకుంది ప్రభుత్వం. ట్రైనింగ్ ప్రోగ్రాంలో 50 వేల మంది విద్యార్థులు, ఐటీ రంగ ఉద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్‌కు 51 శాతానికి పైగా మహిళా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకు న్నారు. ఆంధ్రప్ర దేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబం ధించిన దీరెకాలిక రోడ్ మ్యాప్‌ను విద్యార్థులకు వివరించనున్నారు సీఎం చంద్ర బాబు. క్వాంటం టెక్నాలజీ లక్ష్యాల గురించి సదస్సులో ముఖ్య మంత్రి వివరించనున్నారు. రాష్ట్రంలో క్వాంటం నైపుణ్యాలను



తీర్చిదిద్దేలా క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన మూడు వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ, 100 మందికి ఐబీఎం, టీసీ ఎస్, సహా సీడాక్‌లలో శిక్షణ అవకాశాలు ఉ న్నాయి. ఏపీ నుంచి లక్షలాది మంది క్వాంటం నిపుణులను తయారు చేయటమే లక్ష్యంగా క్వాంటం ప్రోగ్రామ్ జరగనుంది.

## అమరావతిలో కొత్త ప్రాజెక్టులు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్ష్యంలో సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు. రాజధానిలో అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సమీక్షించనున్నారు సీఆర్డీఏ అథారిటీ. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు– మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర్ణయం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిటిషన్ మీద సానుకూలంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు

**ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశా లను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధిం చాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు. సోషల్ మీడియా వేదికలు, ఈ–కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుం దని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు. దీంతో.. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడియా సంస్థలు, ఈ–



కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకు లను తొలగించాలని కూడా కోర్టు సూచించినట్లు సమాచారం. ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్య పరంగా వాడుకోకుండా ఉండే హక్కునే 'పర్సనాలిటీ రైట్స్' అం టారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.

## తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా

## ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం : మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ పర్యాటక శాఖ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 8–10 వరకు విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లో నిర్వహణ : మంత్రి కందుల దుర్గేష్. సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకరంగం, సాం స్కృతిక చర్చలను ఈ వేడుక ద్వారా ఒకే బహిరంగ వేదికపైకి తేనున్నామని తెలిపిన మంత్రి దుర్గేష్. తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడంతో పాటు, సమకాలీన సృజనాత్మక పద్ధతులకు పెద్దపీట వేస్తూ వేడుక నిర్వహణ. ఏపీని సాంస్కృ తిక మార్పిడికి, కళాత్మక భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా అమరావతి ఫెస్టివల్ ఆఫ్ సినిమా, కల్చర్, లిటరేచర్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపిన మంత్రి దుర్గేష్. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దార్శనికతలో భాగంగా ఈ ఉత్సవం రూపుదిద్దుకుందన్న మంత్రి దుర్గేష్. కేవలం ఇండోర్ హాల్స్‌కే పరిమితం కాకుండా, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం దీని ప్రత్యేకత అని తెలిపిన మంత్రి దుర్గేష్. తెలుగు కథలు, సినిమాలకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, అమరావతి–విజయవాడ ప్రాంతాన్ని ఒక సమకాలీన సాంస్కృతిక రాజధానిగా మార్చడమే ఈ పండుగ లక్ష్యమన్న మంత్రి దుర్గేష్. ఈ ఉత్సవం ఏపీ వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా, స్థానిక కళాకారులకు, కళాభిమానులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఆవకాయ్ మంచి వేదిక అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి. ఏపీలో పర్యాటక రంగం, ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో సంస్కృతిని ఒక బలమైన పిల్లర్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతకు 'ఆవకాయ' ప్రతిరూపం : మంత్రి కందుల దుర్గేష్. 3 రోజుల పాటు సాగే ఈ వేడుకలో తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయని వెల్లడి.

## సస్పెండెడ్ ఎమ్మెల్యే శాసనసభ సభ్యత్వం రద్దు.. స్పీకర్ కీలక నిర్ణయం

**కోల్‌కతా:** ముర్షిదాబాద్ జిల్లాలో బాబ్రీ తరహా మసీదు నిర్మిస్తానని ప్రకటించి డిసెంబర్ 4న సస్పెండయిన తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్‌పై పశ్చిమబెంగాల్ అసెంబ్లీ స్పీకర్ బిమన్ బెనర్జీ కఠిన చర్యలు తీసుకున్నారు. కబీర్ శాసనసభ సభ్య త్వాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ముర్షిదాబాద్ జిల్లాలో ఇటీవల బాబ్రీ తరహా మసీదు నిర్మాణానికి కబీర్ శంకుస్థాపన చేశారు. తాజాగా 'జనతా ఉన్నయన్ పార్టీ' అనే సొంత పార్టీని సోమవారం నాడు ప్రకటించారు. బెల్డంగాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కబీర్ మాట్లాడుతూ, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని, తాను ముర్షిదాబాద్‌లోని రెజినగర్, బెల్డంగా నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తానని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే 8 మంది అభ్యర్థుల పేర్లను కూడా ఆయన ప్రకటించారు. ఎన్ని సీట్లలో తమ పార్టీ పోటీ చేస్తుందో తరువాత తెలియజేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని గద్దె దింపడమే తమ లక్ష్యమని చెప్పారు. మమతా బెనర్జీ ఒకప్పటి మనిషి కాదని, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేరని ఆరోపించారు.

**2015లోనూ సస్పెండైన కబీర్**

ముఖ్యమంత్రి మమతాబెనర్జీని విమర్శించడంతో 2015లోనూ ఆరేళ్ల పాటు కబీర్‌ను టీఎంసీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత 2016లో రెజినగర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అనంతరం ఆయన కాంగ్రెస్‌లో చేరారు.

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరారు. ముర్షిదాబాద్ లోక్‌సభ నుంచి బీజేపీ టిక్కెట్‌పై ఆయన పోటీ చేశారు. అయితే టీఎంసీ, కాంగ్రెస్ తర్వాత మూడో ప్లేస్‌లో నిలిచారు. తిరిగి 2021లో ఆయన టీఎంసీలో చేరి భరత్‌పూర్ ఎమ్మెల్యేగా గెలిచారు.

# మహిళా సాధికారతకు చిరునామా...కూటమి ప్రభుత్వ పాలన

**- నాబార్డ్ సహకారంతో అరటి బోదెల నారతో గృహోపకరణాల శిక్షణా కేంద్రం ప్రారంభం - ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అరటి నార ఉత్పత్తులు వినియోగించండి - అరటి బోదెల నుంచి తీసిన నారతో మహిళలకు ఉపాధి కల్పన - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బ్యాంక్ లింకేజ్ ద్వారా 361 స్వయం సహాయక సంఘాకు 25 కోట్ల 28 లక్షల 40 వేల రుణాలు - స్త్రీనిధి పథకం మరో 428 గ్రూపులకు 11 కోట్ల 45 లక్షలు రుణాలు అందజేత - అంగన్ వాడి కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ - అక్క చెల్లెమ్మలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తుంది - అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో అనారోగ్య బాధితులకు సి ఏం ఆర్ ఎఫ్ ద్వారా 6. 5 కోట్ల ఆర్థిక సహాయం అందించాం - ఇందుకూరు పేటలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**














**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహిళా సంక్షేమమే లక్ష్యంగా చంద్ర బాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇందుకూరు పేట మండలం కొత్తూరు గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు రుణాలు మరియు అంగన్ వాడీ కార్యకర్తలకు 5జి ఫోన్ల పంపిణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఐసిడిఎస్ అధికారులతో కలిసి అంగన్ వాడి కార్యకర్తలు మరియు స్వయం సహాయక సభ్యులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన అరటి బోదెల నారతో గృహోపకరణాల శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. అరటి బోదెల నారతో చేసిన వేమిరెడ్డి దంపతుల చిత్ర పాఠాలను డిఆర్డిఎ అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అరటి బోదెల నారతో తయారయ్యే సంచులు, బుట్టలు, మ్యాట్లు, హోమ్ డెకర్ ప్రొడక్ట్స్‌కు దేశంలోనే కాదు విదేశాల్లో కూడా మంచి డిమాండ్ వుందన్నారు. మహిళల ఉపాధి కల్పనకై అరటి నారతో తయారు చేసే బుట్టలు, బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రానికి శ్రీకారం చుట్టిన నాబార్డ్ అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. అరటి బోదెల నారతో సంచులు, బుట్టల తయారీ ప్రారంభమైతే ఇన్నాళ్లు వ్యర్థంగా భావించి గెలలు కోసేసాక రైతులకు అరటి బోదెలను కాల్చేసే బాధ తప్పడంతో పాటు ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇందుకూరు పేటలో తయారయ్యే వస్తువులు కేవలం మన జిల్లాకో, రాష్టానికో పరిమితం కాకుండా, గ్లోబల్ మార్కెట్‌కు వెళ్లాలని నేను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ బ్యాంక్ లింకేజ్ ద్వారా 361 స్వయం సహాయక సంఘాకు 25 కోట్ల 28 లక్షల 40 వేలు, స్త్రీనిధి పథకం మరో 428 గ్రూపులకు 11 కోట్ల 45 లక్షల రూపాయల రుణాలుకు సంబంధించిన జెంబో చెక్కుతో స్వయం సహాయక సంఘాలకు అందచేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి అన్న లక్ష్యంతో అక్క చెల్లమ్మలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూతని స్తుందన్నారు. రుణాలు అందుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు చిరు వ్యాపారాలు, చేతి వృత్తుల ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకేయాలని సూచించారు. ఇందుకూరు పేట మండల పరిధిలోని అంగన్‌వాడి కార్యకర్తలకు 87 5జి స్మార్ట్ ఫోన్లు అందచేస్తూ అంగన్ వాడి వర్కర్ల సేవలను కొని యాడారు. మారు మూల పల్లెటూళ్లకు పోయి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సేవలు, చిన్నారులకు విద్యా బోధన అంగన్ వాడీల సేవలు మానవత్వానికి మారు పేరుగా అభివర్ణించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు వివరించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో అనారోగ్య బాధితులకు సి ఏం ఆర్ ఎఫ్ ద్వారా 6. 5 కోట్ల ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. మంత్రి లోకేష్ విద్యా శాఖలో చేపట్టిన సంస్కరణల కారణంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతమైందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత గురించి ప్రభుత్వం ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి నాగరాజకుమారి, సిడిపిఓ లక్ష్మీదేవి, తహసీల్దారు మురళి, ఎంపీడీఓ నాగేంద్ర ఎస్ఎంఎస్ఇ రాష్ట్ర డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, జనార్దన్ గౌడ్, కదిరి చంద్రారెడ్డి, బెజవాడ సుధాకర్ రెడ్డి టిడిపి, జనసేన, బీజీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ బ్యాంక్ 50 ఏళ్ళు పూర్తి చేసుకోవడం సహకార వ్యవస్థకే గర్వకారణం

**- 645 మంది సభ్యులతో 45 వేల రూపాయల షేర్ క్యాపిటల్‌తో చిన్న మొక్కగా ప్రారంభమై నేడు 65 కోట్ల 32 లక్షల టర్నోవర్‌తో మహావృక్షంలా ఎదిగింది - ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటికి పునాదులు వేసిన కీర్తిశేషులు యర్రంరెడ్డి బాల కృష్ణా రెడ్డి, స్వర్గీయ గునపాటి సుబ్బరామిరెడ్డిలకు ఘన నివాళులు - 50 ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో రైతులకు సేవలందించిన అధ్యక్షులు, డైరెక్టర్లు మరియు బ్యాంకు సిబ్బందికి అభినందనలు - మరో వందేళ్ల పాటు ఈ సొసైటీ రైతుల కళ్లల్లో వెలుగులు నింపాలి - విపిఆర్ ఫౌండేషన్ ద్వారా టెంకాయ, మామిడి రైతుల కోసం పవర్ స్ప్రేయర్ ఏర్పాటు - ఇందుకూరుపేట కో ఆపరేటివ్ బ్యాంక్ స్వర్ణోత్సవ సభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటికి పునాదులు వేసిన కీర్తిశేషులు యర్రంరెడ్డి బాల కృష్ణా రెడ్డి, స్వర్గీయ గునపాటి సుబ్బరామిరెడ్డిలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవ సంబరాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సొసైటీ కార్యవర్గం మరియు సభ్యులైన రైతులకు శుభాకాంక్షలు తెలియచేసారు. 1956 లో బ్యాంకింగ్ వ్యవస్థ లేని రోజుల్లో కీర్తిశేషులు శ్రీ యర్రంరెడ్డి బాల కృష్ణా రెడ్డి గారు సహకార వ్యవస్థ పై రైతులకు అవగాహన కల్పించి ఈ సొసైటీకి బీజం నాటారన్నారు. నాడు 645 మంది సభ్యులతో 45 వేల రూపాయల షేర్ క్యాపిటల్‌తో చిన్న మొక్కగా ప్రారంభమై నేడు మహావృక్షంలా ఎదిగి 65 కోట్ల 32 లక్షల టర్నోవర్‌తో వేలాది మంది రైతులకు నీడ కల్పించడం సహకార వ్యవస్థకు గర్వకారణమన్నారు. వర్షాలు పడక పంట పండకపోయినా తుఫానులొచ్చి నోటికాడి పంటా నీళ్ల పాలైన అప్పులు తీర్చలేక రైతు గుండె భారమైనప్పుడు ఇందుకూరుపేట కో ఆపరేటివ్ బ్యాంక్ .. 'నేనున్నాను' అని రైతుల భుజం తట్టిందన్నారు. పిల్లల పెళ్లిళ్లు వారి చదువులకు ఇందుకూరు పేట కో ఆపరేటివ్ బ్యాంక్ రైతులకు అండగా నిలిచిందన్నారు. 50 ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటి అభివృద్ధిలో భాగస్వాములై రైతులకు సేవలందించిన అధ్యక్షులు, డైరెక్టర్లు మరియు బ్యాంకు సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. 2024-25 సంవత్సరంలో సభ్యులకు 27 కోట్ల 67 లక్షలు రుణంగా ఇవ్వడమే కాకుండా సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు, పురుగు మందులు అతి తక్కువ మార్జిన్ తో రొయ్యల, చేపల రైతులకు ఫీడ్ అందిస్తూ తెలిసింది. దాదాపు 70 లక్షలు ఆదాయాన్ని ఆర్జించిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బ్యాంక్ సేవలను కొనియాడారు. రైతుల సౌకర్యార్థం మైపాడు మరియు జగదేవపేట బ్రాంచీలతో పాటు 700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మూడు గోదాములు నిర్వహిస్తూ సహకార బ్యాంకులకే ఆదర్శంగా నిలుస్తుందన్నారు ఇందుకూరు పేట సొసైటి. రైతులకు అండగా నిలుస్తున్న ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉ ందన్నారు. ఈ 50 ఏళ్ల ప్రయాణం కేవలం ఆరంభం మాత్రమే.. మరో వందేళ్ల పాటు ఈ కోఆపరేటివ్ సొసైటీ ఇలాగే రైతుల కళ్లల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధ్యక్షులు గండవరపు అమర్ నాథ్ రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ అధికారులు కాటసాని తిరుపాల్ రెడ్డి, బి రవికుమార్, డైరెక్టర్లు పెనుబల్లి కృష్ణ చైతన్య, సుద్దలగుంట ప్రమీల, రాష్ట ఎంఎస్ఎంఇ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి సినియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, పిఎల్ రావులతో పాటు స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ పంపిణీకి గ్రీన్ సిగ్నల్

## - రెండు ఎకరాల లోపల ప్రభుత్వ భూములను సాగు చేసుకునే పేదలు అర్హులు

## - సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి పనులపై చర్చించిన వివిధ శాఖల అధికారులు









**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇప్పుడు వరకు ఇంటి స్థలాల కోసం కేవలం 27 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని ఇంకా అవకాశం ఉందని, సాదా బైనమా 2024 జూన్ 24 ముందు అమ్మకం మరియు కొనుగోలు చేసుకున్న వారు అర్హులు అని తాహిసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. పశువుల హాస్టల్‌కు భూసేకరణ, డక్కిలి ఆర్టీసీలో చెత్తను తొలగించి ఆర్టీసీ ఆక్రమణలను తొలగించి వారికి వ్యాపార సముదాయాలకు ప్రతిపాదనలు చేశారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కిషోర్ తెలిపారు. పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేయాలని, అందుకు సంబంధించి పోస్టర్ డాక్టర్ బిందు మాధురి ఆవిష్కరించారు. అంగన్వాడిలలో మౌనిక వసతులు, మరుగుదొడ్లకు 37 లక్షలు, త్రాగునీరుకు 7 లక్షలు మంజూరు అయి ఉన్నాయి అని, త్వరితగతిన పూర్తి చేయాలని, ఐసిడిఎస్ సిడిపిఓలో మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని వ్యవసాయ అధికారి శిరీష తెలిపారు. సంగనపల్లి గ్రామ సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గ్రామాలకు మంజూరుపై సర్పంచులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, కేవలం తీర్మానాలపై సంతకాలుకు మాత్రమే సర్పంచులు అవసరంగా ఉందన్నారు. సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు తప్పక పాల్గొనాలని గ్రామాభివృద్ధి నిధుల మంజూరు పై అవగాహన మాట్లాడటం జరగాలని మాజీ జడ్పిటిసి రామ చంద్ర నాయుడు మాట్లాడారు. అధికారులు సర్పంచులు ఎంపిటిసిలకు ప్రభుత్వ పథకాలు నిధులు మంజూరుపై వారితో చర్చించాలని వారికి సహకరించిన వారిపై ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో రవీంద్రబాబు మాట్లాడారు.

గ్రామ పంచాయతీలకు కేటా యించిన నిధులు దేనికి సరిపోవటం లేదని వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత ఎంపీపీ గోను రాజశేఖర్ వహించారు. అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# "నెల్లూరు ఇరిగేషన్‌లో అంతులేని అవినీతి" : కాకాణి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, నారికేళ్లపల్లి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ దేశీ నాయక్, కార్యాలయ మేనేజర్ గంగాధర్ రెడ్డిలు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారంటూ కాకాణి మండిపాటు. నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ దేశీ నాయక్, మేనేజర్ గంగాధర్ రెడ్డిలతో పాటు, వాళ్ళ కుటుంబ సభ్యుల ఆస్తులు, ఫోన్ పేలకు సంబంధించిన వివరాలను అవినీతి నిరోధక శాఖ అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేసిన కాకాణి. నెల్లూరు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారుల అవినీతిపై అనేక వాస్తవాలను త్వరలోనే జిల్లా ప్రజలకు, రైతులకు తెలియజేస్తానన్న కాకాణి. ఇటీవల వైద్య పరీక్షలు చేయించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి. ఇరిగేషన్ పనులలో సోమిరెడ్డి సారథ్యంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుంది. నెల్లూరు జిల్లా ఇరిగేషన్ పనులలో ఇరిగేషన్ మంత్రి రామానాయుడుకు, సోమిరెడ్డికి పర్సంటేజీలు ఇవ్వాలంటూ ఇరిగేషన్ అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారు. దేశీ నాయక్, గంగాధర్ రెడ్డిలాంటి అవినీతిపరులతో నెల్లూరు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో విచ్చలవిడిగా అవినీతి తాండవం ఆడుతుంది. నెల్లూరు ఇరిగేషన్ కార్యాలయంపై ప్రతినిత్యం వస్తున్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని పలువురు రైతులు, కాంట్రాక్టర్లు కోరుకుంటున్నారు. దేశీ నాయక్ ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా కాక, సోమిరెడ్డికి దళారీగా వ్యవహరిస్తున్నాడు. ఇరిగేషన్ శాఖ మేనేజర్ గంగాధర్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అవినీతిని గమనించి, జిల్లా నుండి తరిమికొట్టాం. గంగాధర్ రెడ్డి అనే వ్యక్తి మేనేజర్‌గా వ్యవహరిస్తూ, తనపై వచ్చిన ఆరోపణలను విచారణ చేస్తున్న జాయింట్ డైరెక్టర్ స్థాయి మహిళా ఉద్యోగిని ప్రలోభాలకు గురి చేసి, విచారణలో వాస్తవాలు బయట పడకుండా కప్పిపుచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇరిగేషన్ శాఖలో దేశీ నాయక్, గంగాధర్ రెడ్డిల బాగోతాన్ని బట్ట బయలు చేసి, విచారణ చేపట్టి, కఠిన చర్యలు చేపడతాం. దేశీ నాయక్, గంగాధర్ రెడ్డిలు సోమిరెడ్డి సేవలో తరిస్తూ, సూట్ కేసులు మోస్తూ, తమపై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ సాఫీగా జరగనివ్వకుండా, సోమిరెడ్డి ద్వారా అడ్డుకుంటున్నారు. నెల్లూరు జిల్లా ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న అవినీతిని జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అందరూ దృష్టి పెట్టి, అడ్డుకునే ప్రయత్నం చేయాలి. సోమిరెడ్డి తన ఇరిగేషన్ అవినీతి వ్యాపారంలో ఇరిగేషన్ శాఖ అధికారులను భాగస్వాములుగా చేసుకున్నాడు. నక్కల కాలువ పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేస్తే, నేడు పనులు చేయకుండానే సోమిరెడ్డి దొంగ బిల్లులు చేసుకొని దోచుకుంటున్నాడు. షట్టర్ కాంట్రాక్టర్లు తనకు డబ్బులు ఇవ్వలేదనే నెపంతో, షట్టర్ పనులలో అవినీతి జరిగిందంటూ సోమిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. సోమిరెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి గత ప్రభుత్వంలో చేసిన పనులకు, ఈ ప్రభుత్వంలో పర్సంటేజీలు దండుకుంటున్నాడు. ఇరిగేషన్ శాఖలో చేసిన పనులకు బిల్లులు రావాలంటే, సోమిరెడ్డితో బేరసారాలు చేసుకొని రమ్మని అధికారులే చెప్పడం దౌర్భాగ్యం. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఇరిగేషన్ పనులపై సిబిఐ విచారణ జరిపించాలి. సోమిరెడ్డి బ్లాక్ మెయిలింగ్ కోసం కాకుండా, రైతుల సంక్షేమం కోరితే, సోమిరెడ్డి ఆరోపిస్తున్న షట్టర్ పనులపైనైనా, విచారణ జరిపించాలి. అధికారులు నేడు చేసే పాపాలే, రేపు వారి పాలిట శాపాలుగా మారుతాయని గుర్తుంచుకోవాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై అవిచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన వారి నుండి తిరిగి వసూలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. సోమిరెడ్డి జాబ్ మేళాల పేరిట, నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. అసమర్థ ముఖ్యమంత్రి పాలనలో రైతులు అన్ని విధాలా ఇబ్బందులు పడుతూ బోరుమంటున్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తుంది. కూటమి నాయకులు అభివృద్ధి, సంక్షేమం అందించామని ప్రజలకు చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారు. సాక్షాత్తు చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి చేశామని అనుకోవడం తప్ప, ప్రజల్లో ఆ భావన లేదని చెప్పడం కూటమి పాలన అసమర్థతను తెలియజేస్తుంది. చంద్రబాబు తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు జిల్లా కలెక్టర్లపై నిందలు మోపుతున్నాడు. చంద్రబాబు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడంతో, అతితక్కువ కాలంలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూతగట్టుకున్నాడు. సోమిరెడ్డి కాంట్రాక్టల కోసం థర్మల్ విద్యుత్ కేంద్రాల మీద తన అనుచరులతో దాడి చేయిస్తున్నాడు. పామాయిల్ అసోసియేషన్‌ను తన ఆదాయ వనరుగా చేసుకొని, సోమిరెడ్డి దౌర్జన్యాలు చేయడంతో, వ్యాపారస్తులు తమ ట్యాంకర్లను అమ్ముకుంటున్నారు. ఎప్పుడూ లేనివిధంగా బూడిద తరలించే బంకర్ల నుండి 300 రూపాయల చొప్పున సోమిరెడ్డి దారి దోపిడీ చేస్తున్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం కావడం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసహనానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో, నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాం. థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటులో భూములు కోల్పోయిన దాదాపు 200 కుటుంబాలకు చెందిన వ్యక్తులకు జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాలు ఇచ్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీని మత్స్యకారులతో సహా, ముత్తుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేశాం. ఎన్నికల్లో 41 వేలు నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజీ అందిస్తానని, అధికారంలోకి వచ్చిన సోమిరెడ్డి గాలి మాటలు మాట్లాడుతూ, కాలయాపన చేస్తున్నాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, సోమిరెడ్డి ఫిషింగ్ జెట్టి పనులను అర్ధాంతరంగా ఆపించేశాడు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, అవసరమైన చోట సైడు కాలువల నిర్మాణం, థర్మల్ విద్యుత్ కేంద్రాలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, మత్స్యకారేతర ప్యాకేజీ, ప్రతి గ్రామంలో 25 వేల రూపాయలు చొప్పున ప్రతి కుటుంబానికి అందించడం, ఫిషింగ్ జెట్టి పనులను ప్రారంభించడం లాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించాం. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నా పూర్తి అండదండలు అందిస్తా. మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డికి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు.





# విక్రమ సింహపురి వర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ విద్యపై నేషనల్ ఎడ్యుకేషన్ దృక్కోణాలు 'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్' కార్యక్రమం ప్రారంభం









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి యూనివర్సిటీలోని సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రోజుల ఉపాధ్యాయ విద్యపై నేషనల్ ఎడ్యుకేషన్ దృక్కోణాలు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

NEP-2020తో విద్యావ్యవస్థలో సమూల మార్పులు: విసి

ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం-2020 భారత విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

పరిశోధనలే కీలకం: ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు మరియు నైతిక విలువల పెంపొందింపుపై దృష్టి సారించాలని సూచించారు.

నైపుణ్యాభివృద్ధి: మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులను నవీకరించుకోవడానికి ఇటువంటి ఎఫ్‌డిపిలు ఎంతో దోహదపడతాయని అనుభవ పూర్వక విద్యను అందించాలని ఆయన పేర్కొన్నారు.

అతిథుల ప్రసంగాలు


కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్వీఎంవీవీ (తిరుపతి) బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ఆచార్య టి.జి. అమృతవల్లి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ శిక్షణలో అనుభవాధారిత బోధన, సాంకేతికత వినియోగం అత్యంత కీలకమని తెలిపారు.

NCERT రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఓఎస్‌డీ ఆచార్య బి. రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు సృజనాత్మక మరియు టెక్నాలజీ ఆధారిత పద్ధతులను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్‌పర్సన్ ఆచార్య జి.విశ్వనాథప్ప మాట్లాడుతూ, జాతీయ పాఠ్యచట్రం గురించి విశదంగా వివరించారు. NEP-2020లో భాగంగా రూపొందించిన జాతీయ పాఠ్యచట్రం ఉపాధ్యాయ విద్య, విద్యార్థి కేంద్రిత అభ్యాసం, నైపుణ్యాధారిత బోధనకు దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. పాఠ్యప్రణాళికల రూపకల్పనలో సౌలభ్యం, సమగ్రత మరియు సాంకేతికత వినియోగం కీలకమని ఆయన పేర్కొన్నారు. సమన్వయం - నిర్వహణ

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ అధ్యక్షత వహించగా, డాక్టర్ ఆర్. మధుమతి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. అధ్యాపకులు ఆచార్య సుజా ఎస్ నాయర్, డాక్టర్ పి చెంచురెడ్డి, డాక్టర్ బి వి సుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులు మరియు పరిశోధన విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

# దాజీ మాస్టారు చిత్రాలను రావి, మర్రి ఆకులపై, గాజు కొవ్వొత్తిపై ధ్యాన చిత్రాలు : సోమా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమ పద్మ రత్నం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ కన్హా శాంతి వనం గురువర్యులు దాచి మాస్టారును పెన్సిల్‌తో చిత్రం మరియు రావి మర్రి ఆకులు గాజు కొవ్వొత్తులపై ధ్యాన చిత్రాలు అద్భుతంగా వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న జరుపుకుంటారు దీనిని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది ధ్యానం యొక్క శక్తిని మరియు మానసిక శారీరక ఆరోగ్యం పై దాని సానుకూల ప్రభావం గురించి అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశం ఒత్తిడితో కూడిన ప్రపంచంలో ప్రశాంతతను ప్రోత్సహించడానికి ఇది ఒక రోజు అని కొనియాడారు.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ - దివస్ సందర్భంగా చీపురు పట్టిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతే దైవత్వమనే పెద్దల మాటను ఆచరణలో నిజం చేసి చూపాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయ పరిసరాలలో ఆమె స్వయంగా చీపురు పట్టి వీధులు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌లా మారారు. అనంతరం ప్రజలచే పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియచేసే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పెద్దలు పిల్లలకు పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాల ప్రశుభ్రతే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడిలు తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

జొన్నవాడ కామాక్షమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కడంటే అక్కడ వ్యర్థాలు వేయకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఒక భక్తుడు ఆలయ ప్రాంగణంలో పడి వున్న కాగితాన్ని మనం తీసి డస్ట్‌బిన్‌లో వేసినా అది మనం అమ్మవారికి చేసే నిజమైన సేవ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి. సర్పంచ్ పెంచలయ్య, ఆలయ ఇఓ శ్రీనివాసులు రెడ్డి బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రాష్ట చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, జొన్నవాడ ఆలయ పాలకమండలి సభ్యులు మరియు స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ చేసిన కూటమి నాయకులు

**తాళ్ళరేవు, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీలో గల రెండు రైతు భరోసా కేంద్రాల్లో కూటమి నాయకులు తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), తాళ్ళరేవు సొసైటీ అధ్యక్షులు విళ్ళ వీర, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెచ్చెట్టి శ్రీలక్ష్మి, విళ్ళ సత్యనారాయణ, ధూళిపూడి సుబ్రహ్మణ్యం, దడాల సత్తికొండ, ధూళిపూడి గోపి, పితాని వీరబాబు, వ్యవసాయ సిబ్బంది ప్రియాంక, తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రైతులకి కార్డులు అందజేశారు. రైతులకి కావలసిన అన్ని రకాల పిండిలు సొసైటీలో అందుబాటులో ఉంటాయి అని వీర తెలియజేశారు. తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బాబి మాట్లాడుతూ ప్రతీరైతూ రసాయనాల వాడకం తగ్గించి కషాయాలు వాడాలని, కూటమి ప్రభుత్వం కోరిక మేరకు ప్రకృతి వ్యవసాయం కొంత మేరకు చేయాలని, వాళ్ళకి కావసిన సూచనలు, సలహాలు కషాయాలు కూడా అందజేస్తామని తెలిపారు.



# సంపాదకీయం

## హెూదా వెనక్కు వెళ్ళిపోయింది

తొలి పుస్తకం ప్రచురణ కోసం చాలా మంది సహ కవులు, రచయితలు పడే తప్పనిసరి కష్టాలు నేను పడలేదు. ఐనా నా మొదటి పుస్తకం 'భద్రాచలం మన్నెం కతలు' అన్ని దశల్లోనూ ప్రత్యేక అనుభవాన్ని మిగిల్చింది. పాలనా వ్యవస్థలో అంతరాగేంగా ఒక ఐఏఎస్ అధికారిగా ఉన్న నేను- వ్యవస్థ వల్ల ఆదివాసీ గిరిజనులు పడుతున్న కష్టనష్టాలను రాసి పుస్తకంగా తీసుకు రావడం అందరిలోనూ ఆశ్చర్యాన్నీ ఆసక్తినీ కలిగించింది. ఈ పుస్తకం రాయడానికి అత్యంత పరోక్షంగా కారణభూతుడైనవాడు మీడియాలో ఉన్న నా మిత్రుడు. ఆయన తన ఉద్యోగ నిర్వహణలో భాగంగా మీడియా టూర్‌కు నేను పని చేస్తున్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పాల్వంచకు వచ్చారు. అక్కడ చూసిన దాన్ని తన పత్రికలో ప్రచురించారు. అందులో తనకు నాపైన ఉన్న అభిమానాన్ని వ్యక్తీకరించిన తీరు నా ఉద్యోగంలో నాకు కొన్ని కష్టాలను తెచ్చిపెట్టింది. నేను అర్థాంతరంగా బదిలీ అయ్యాను. బదిలీ బాధాకరం కాదు, అయిన విధానం చాలా బాధాకరం. అది ఓ సింహావలోకనానికి దారి తీసింది. ఒక ఐఏఎస్ అధికారికి పాలనా వ్యవస్థలో పరిమితుల కారణంగా ఎదురయ్యే సమస్యలేమిటి, ఆ సమస్యల పరిష్కారానికి ఆదివాసీ గిరిజనులే సూచించిన మార్గాలేమిటి, వాళ్ళ నుంచి తాను నేర్చుకున్నదేమిటో కృతజ్ఞతాపూర్వకంగా వారి సహజ వివేకం పట్ల ఆశ్చర్యంతో కూడిన అభిమానాన్ని నెమరు వేసుకునేలా చేసింది. అప్పటి 'ఆంధ్రప్రభ' సంపాదకులు కీశే పొత్తూరి వెంకటేశ్వరరావు గారితో నాకు వ్యక్తిగత పరిచయం ఉండేది. నా బదిలీ ఆయనకు బాధ కలిగించింది. "మీ అనుభవాలను మీరెందుకు రాయకూడదూ" అని నన్నడిగారు. సరే అన్నాను. రాసిన దాన్ని వారు ఆంధ్రప్రభలో ధారా వాహికంగా ప్రచురించారు. ఈ ధారావాహికను అప్పటి 'ఆంధ్ర ప్రదేశ్' పత్రిక సంపాదకులు కీ.శే. పీవీ రావు గారు శ్రద్ధతో చదివినట్టున్నారు. "సమస్యలు మోసుకొచ్చే సన్న జీవుల పట్ల మీరు ఇంత శ్రద్ధ పెట్టడం నను కదిలించింది. మీకు అభ్యంతరం లేకపోతే ఈ రచనను నేను ప్రచురిస్తాను" అని దాని కోసం 'గౌతమీ ప్రచురణలు' స్థాపించారు. పుస్తక ప్రచురణ అంతా ఆయనే చూసుకున్నారు. నేను చేసిందల్లా ఎక్కడెక్కడో ఎప్పుడెప్పుడో తీసిన ఫోటోలను ఆయనకు అందించడమే! అటువంటి ఫోటోల్లో ఒకటి కోయ తెగకు చెందిన సున్నం సిరిమప్పది. ఆయన నాకు మన పరిపాలన వల్ల సాధారణ ప్రజలకు కలిగే కష్ట నష్టాల అనుభవాన్ని కళ్లకు కట్టినట్టు చెప్పాడు. ఒక్క చిత్రం వెయ్యి మాటలకు సమానం అంటారే, అలా నా పుస్తక సారమంతా ఆ ఒక్క చిత్రంలో ఉందనిపించి దాన్నే ముఖచిత్రంగా వేద్దామని పీవీ రావు గారన్నారు. నేను సరే అన్నాను. పుస్తకానికి ముందుమాటను పొత్తూరి వారు ఆదివాసీ గిరిజనుల పట్ల తనకున్న సహానుభూతికి సాక్ష్యంగా మలిచారు. నా చిరకాల మిత్రుడు, ఉద్యోగం లోనూ నా సహచరుడిగా ఉండి, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారితో సహా హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఐఏఎస్ అధికారి కీ.శే. పి.సుబ్రమణ్యం 'నామాట' పేరున పుస్తకంలో విషయాన్ని పరిచయం చేశారు. తొలి ప్రతి చూడగానే నాకు ఆనందం కంటే ఎక్కువగా ఏడుపు వచ్చింది. నా తొలి ఉద్యోగ అనుభవాలు మిగిల్చిన నిరాశను, ఆవేదనను ఒక్క క్షణం గుర్తు చేసిన ఆ ఏడుపుతో మనసంతా తేలికై పోయింది. ప్రచురణ కర్త పీవీ రావు ఈ పుస్తకం కాబోయే ఐఏఎస్ అధికారులకూ, మారుమూల ప్రాంతాల్లో పనిచేయవలసిన వారికీ దిక్సూచిగా ఉంటుందని, కాబట్టి ఇది గిరిజన సంక్షేమ మంత్రి చేతుల మీదుగానే విడుదల కావాలని పట్టుబట్టి అప్పటి మంత్రి భీమారావు గారిని కలిసి ఒప్పించారు. పుస్తకం విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. 'భద్రాచలం మన్నెం కతలు' పుస్తకానికి మంచి స్పందన వచ్చింది. పుస్తకం మీద తెలుగు, ఆంగ్ల దిన వార, మాస పత్రికల్లో మంచి విశ్లేషణాత్మకమైన రివ్యూలు వచ్చాయి. అప్పటి కవులూ, రచయితలు ఆ పుస్తకం మీద తమ అభిప్రాయాలను చాలా ఆసక్తితో పంచుకున్నారు. తరవాతి రోజుల్లో ఈ పుస్తకం అనేక భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఇప్పటికీ ఎందరో కవులూ రచయితలూ నన్ను సాహిత్య కార్యక్రమాలకు ఆహ్వానించడానికి కారణం వారు ఈ పుస్తకాన్ని చదివి ఉండటమే! సాహితీ లోకం నన్ను మన్నెం కతల విద్యాసాగరుగా గుర్తిస్తున్నది. నా ఐఏఎస్ హెూదా వెనక్కి వెళ్ళిపోవడం నాకు సంతోషాన్ని కలిగిస్తున్నది!

## గౌరీనాయుడును అభినందించిన ఎస్.ఐ యు.మహేష్



**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** బొండపల్లి పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పనిచేస్తూ కొంతకాలం క్రింద జరిగిన కానిస్టేబుల్ నియామకాలలో కానిస్టేబుల్‌గా ఎంపికైన గౌరినాయుడును బొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యు.మహేష్, స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై యు. మహేష్ మాట్లాడుతూ తమ స్టేషన్లో పనిచేస్తున్న గౌరీ నాయుడు కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. గౌరీనాయుడు కానిస్టేబుల్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని కానిస్టేబుల్‌గా విధుల్లో చేరాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్ పో ప్రదర్శన ప్రారంభం

### - ముఖ్య అతిథిగా హాజరైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక మినీ బైపాస్ రోడ్డు పివిఆర్ కళ్యాణమండపంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్ పోను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పలు స్టాల్స్‌ను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసి ఉన్న వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు మహిళల కోసం వేలాది రకాల వస్త్రాలను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమన్నారు. ఈనెల 25 వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్ పోను సందర్శించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రముఖ చేనేత తయారీదారులు పాల్గొని వారి ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వెస్ట్ బెంగాల్ బోటిక్ బెనారస్, పోచంపల్లి, కాంచీపురం, ఉప్పాడ, వెంకటగిరి చెందేరి, మైసూర్ సిల్క్ , తదితర పేరెన్నిక కలిగిన వీరలు, డ్రస్ మెటీరియల్స్, జైపూర్, రాజస్తాన్ బెడ్ షీట్స్‌లతోపాటు హస్తకళ వైపుణ్యంతో కూడిన గ్రామ్ గోల్డ్ అభరణాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని ఈ ఎగ్జిబిషన్లో పలు డిస్కౌంట్లు ఇస్తున్నామన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దక్షిణ నియోజకవర్గంలో సెంటు భూములో ఆప్షన్ - 3 ద్వారా పూర్తయిన గృహాలను లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రం అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గం పరిధిలో సెంటు భూములో ఆప్షన్ - 3 ద్వారా పూర్తయిన గృహాలకు స్వాధీన పత్రమును ఎమ్మెల్యే వంశీకృష్ణ లబ్ధిదారులకు అందజేశారు. గంగవరం మరియు నంగినారుపాడు లేఔట్స్ లబ్ధిదారులకు అదనపు రూ.50,000/- సహాయం మరియు హ్యాండోవర్ ప్రక్రియ కార్యక్రమం జూన్ 3 కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యంగా గంగవరం మరియు నంగినారుపాడు లేఔట్స్‌కు సంబంధించిన లబ్ధిదారులకు గత ప్రభుత్వ కాలంలో గంగవరం మరియు నంగినారుపాడు లేఔట్స్‌కు చెందిన లబ్ధిదారులకు రూ.1,80,000/- (ఒక లక్ష ఎనభై వేల రూపాయలు) మాత్రమే గృహ నిర్మాణ సహాయంగా మంజూరు చేయగా, కూటమి ప్రభుత్వం డిసెంబర్ 10, 2024 తరువాత పూర్తయిన (కంప్లీట్ అయిన) ఇళ్లకు సంబంధించి రూ.50,000/- (యాభై వేల రూపాయలు) అదనపు సహాయాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు (గవర్నమెంట్ ఆర్డర్స్) జారీ చేసిన నేపధ్యంలో ఈ అదనపు మొత్తాన్ని హౌస్ హ్యాండోవర్ పత్రాన్ని ఆన్‌లైన్ లాగిన్‌లో అప్‌లోడ్ చేసిన అనంతరం, నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అదేవిధంగా రూ.50,000/- సహాయం ఎస్సీ, ఎస్టి మరియు బీసీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు మాత్రమే వర్తింపజేయబడిందని, ఓ సీ వర్గాలకు ఈ సహాయం వర్తించదు అని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉందని తెలిపారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో గంగవరం మరియు నంగినారుపాడు లేఔట్స్‌కు సంబంధించి మొత్తం 13,983 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయను వీటిలో 3,785 ఇళ్లు ఇప్పటికే పూర్తయ్యాయని అన్నారు. నియోజకవర్గంలో డిసెంబర్ 10, 2024 తరువాత పూర్తయిన ఇళ్లు 2,907 ఉన్నాయనీ, ఈ 2,907 ఇళ్లకు చెందిన ఎస్సీ, ఎస్టి, బీసీ లబ్ధిదారులందరూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రూ. 50,000/- అదనపు సహాయానికి అర్హులని వివరించారు. అదనంగా వచ్చే నిధులతో లబ్ధిదారుల ఇళ్లలో మరియు ఇల్లు చుట్టుపక్కల అవసరమైన పూర్తి పనులు చేయబడును. ముఖ్యంగా లోపల-బయట ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్, లోపల-బయట వైట్ వాష్, పెయింటింగ్, ప్రధాన తలుపులు, బాత్రూమ్ డోర్స్, స్టెప్స్ (మెట్లు) వంటి పనులు చేయబడతాయినీ వివరించారు.అలాగే గతంలో కొంతమంది లబ్ధిదారులు ఇప్పటికే రూ.35,000/- స్వంతంగా చెల్లించిన సందర్భాలలో, వారికి మొత్తం రూ.85,000/- విలువైన అదనపు పనులు (ఎక్స్ట్రా ఐటమ్స్) చేయడం జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఐటమ్స్, వైరింగ్ పనులు మరియు ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు అనుమతించబడిన ఇతర అవసరమైన పనులు కూడా చేయబడతాయని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మి ప్రజలందరికీ మేలు చేకూర్చే విధంగా కృషి చేస్తున్నామని కూటం ప్రభుత్వం అధికారంలో వచ్చినట్టు నుంచి ప్రజా సంక్షేమ దేంగా పని చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్లు, వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ శ్రేణులు గృహ నిర్మాణ అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విశాఖ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాలు నవంబర్ 21 నుండి డిసెంబర్ 19 వరకు జరిగాయి. ఇందులో ముఖ్యంగా నాలుగు గురువారాలు అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్నదానం, ప్రత్యేక పూజలతో వైభవంగా ఈ ఉత్సవాలు జరిగాయి. చివరి రోజు ఊహించిన దానికంటే ఎక్కువ మంది భక్తులు హాజర య్యారు. శుక్రవారం సాయంత్రం ఆలయ ఈవో శోభారాణి ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం వైభోగంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు అలాగే భారీగా భక్తులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, దక్షిణ నియోజకవర్గ జన సేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ గత ఏడాదికంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగిందన్నారు. దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగిందన్నారు. ఈ నాలుగు గురు వారాలు ఆలయ ప్రాంగణం భక్త జనసంద్రంతో నిండిపోయిం దన్నారు. అలాగే చివరి గురువారం నాడు కూడా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేకించి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మవారి మార్గశిర మహెూత్సవాలు విజయవంతం కావడంలో పోలీసు శాఖ, జివిఎంసి, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విశాఖ నగర పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, అలాగే వన్ టౌన్ సీఐ అమ్మవారి ఆలయ ట్రస్టీలకు అలాగే ఇతర ఉత్సవ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆలయ ఈవో శోభారాణి మాట్లాడుతూ చివరి గురువారం నాడు భక్తుల రద్దీ పెరగడంతో పిల్లలు, వృద్ధులు మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది అన్నారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు ఆలయ సిబ్బంది మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఈనెల 17న బుధవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత వేదమంత్రముల నడుమ, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పంచామృతాభిషేకములు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి సహస్రఘటాబిషేకం నిర్వహణ తర్వాత సాయంత్రం 6 గంటల నుండి భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనములు కల్పించామన్నారు. అలాగే శ్రీ జగన్నాధ స్వామి వారి దేవస్థానం వద్ద మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. సుమారు 20,000 మంది వరకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. భక్తులు శ్రీ అమ్మవారిని త్వరితంగా దర్శించుకొన్నందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎన్ ప్రసాద్, ఆనంద్,ఈ ఈ రమణ, శ్రీనివాస శర్మ, భీమ శంకర శాస్త్రి, గణేష్, శేషు, కేదార్ లక్ష్మి, రామ్ కుమార్, భద్ర రావు, విఏ నాయుడు, శ్రీకాంత్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి వికాసానికి వ్యాయామం ఒక గీటురాయి

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మనిషి తన జీవన శైలిలో వ్యాయామం ఒక గీటురాయని ప్రతీ ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని వ్యాయామం కోసం కేటాయించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. 63వ విశాఖ జిల్లా పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ (పురుషులు మరియు మహిళల విభాగంలో) చాంపియన్ షిప్-2025 పోటీలు విశాఖ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, శ్రీ విజయేంద్ర వ్యాయామ మండలి ఆధ్వర్యంలో శనివారం సంగివలస మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ బీసీడి నాయకుడు అక్కరమాని మంగ రాజు హాజరై ప్రారంభోత్సవం చేసారు. ఈ వ్యాయామానికి ప్రో పిట్‌నెస్ జోన్ రవి, కమల్ ట్రైనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యమని మన పూర్వికులు చెప్పేవారని అన్నారు. నేటి ఫాస్ట్ యుగంలో మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కానీ మనిషి ఆర్థికంగా ఎంత ఎదిగినా ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని అన్నారు. వ్యక్తి వికాశానికి, శరీర ధృఢత్వానికి వ్యాయామం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. అందువలన ప్రతీ ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని వ్యాయామం కోసం కేటా యించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సంగివలస మైదానంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలు మనిషిలో ఉత్తేజం నింపుతాయని అన్నారు. ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతీ ఒక్కరికీ నా శుభాకాంక్షలు అని గంటా నూకరాజు అన్నారు. మాజీ బీసీడి నాయకుడు అక్కరమాని మంగ రాజు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన యువతలో చైతన్యం వస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించినా నా యొక్క సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ పవర్ లిఫ్టర్ పవర్ లిఫ్టింగ్ ఇండియా నేషనల్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ మద్ది ప్రభాకర్ రావు, ఐబిబిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ కె.గురునాదరావు, అక్కరమాని బుజ్జి, లోవరాజు, నమ్మి సూరిబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు త్వరలో భూ పంపిణీ

### - ఆక్రమణలపై కఠిన చర్యలు : తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు



**డక్కిలి, (రాజధాని వార్తలు):** అర్హులైన నిరుపేదలకు త్వరలోనే భూ పంపిణీ చేపట్టనున్నట్లు డక్కిలి తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ గోను రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములను అక్ర మంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను త్వరలో నిర్వహించనున్న భూ పంపిణీ కార్యక్రమంలో అర్హులైన నిరుపేదలకు పట్టాల రూపంలో పంపిణీ చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు తమ రికార్డులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని తెలిపినట్లు వివరించారు. గ్రామ కంఠం, అనాదీనం భూముల్లో పక్కా గృహాలు నిర్మించుకుని నివసిస్తున్న వారికి క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చట్టబద్ధ హక్కులు పొందాలని సూచించినట్లు తెలిపారు. సివిల్ సప్లయిస్‌కు సంబంధించి సింగిల్ యూనిట్ రేషన్ కార్డు కావాలనుకునేవారు తమ సమీప సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే సాదాబైనామ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, అర్హత కలిగిన రైతులు క్రయవిక్రయాలు చేసుకున్న భూములకు సాదాబైనామా ద్వారా రిజిస్ట్రేషన్ హక్కు పొందవచ్చని వివరించారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, నిరుపేదలకు భూ హక్కులు కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని తహసీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎండీవో రవీంద్రబాబు, వ్యవసాయ శాఖ ఏవో శిరీష, మాధవాయపాళెం సొసైటీ అధ్యక్షుడు రత్నాద్రయ్య నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గద్దం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజాకి సెంటిమెంట్ ప్లస్ సేఫ్ జోన్!



మాస్ మహారాజా రవితేజ కొంత కాలంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు దూరమైన సంగతి తెలిసిందే. తన మార్క్ మాస్ ఎలివేషన్లు ఇచ్చుకుంటూ సినిమాలు చేస్తున్నాడు. వాటి ఫలితాలు తీవ్ర నిరాశ పరుస్తున్నాయి. నిర్మాతలు, సినిమాను కొన్న వాళ్లు తీవ్ర నష్టాల్లో మునిగిపోతున్నారు. దీంతో రాజా మార్కెట్ డౌన్ అవుతుంది. ఫ్లాప్‌ను రవితేజ సీరియస్‌గా తీసుకోకపోయినా? నష్టపోయిన వాళ్లు మాత్రం సీరియస్‌గానే తీసుకుంటున్నారు. ఇదే కొనసాగితే మార్కెట్ పై ప్రభావం తప్పదు. ఇలాంటి పరిస్థితులున్నా రవితేజ జోరు కూడా ఎంత మాత్రం తగ్గదు అన్నది అంతే వాస్తవం. కొత్త కొత్త ప్రాజెక్ట్‌లతో జోరు చూపిస్తూనే ఉంటాడు. తాజాగా ఈ ఏడాది సంక్రాంతికి భర్త మహాశయులకు విజ్ఞప్తి అంటూ ప్రేక్షకుల ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇదీ పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. కిషోర్ తిరుమల సినిమాలంటే మినిమం గ్యారెంటీ ఉంటుంది. ఎలాంటి అసభ్యతకు తావు లేకుండా క్లాసిక్ సినిమాలు తీయడంలో స్పెషలిస్ట్. అందులోనూ అతడి కథలు రోటీన్‌గా ఉండవు. రెగ్యులర్ చిత్రాలకు భిన్నంగా ఉంటాయి. భర్త మహాశయులు విషయంలో కూడా కొత్త దనం ఉంటుందని ప్రేక్షకాభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ కూడా ఏర్పడింది. ఆ క్రేజ్‌కి ఇప్పుడు రవితేజ సక్సెస్ సెంటిమెంట్ కూడా తోడవుతుంది. గతంలో రవితేజ హీరోగా నటించిన ఫ్యామిలీ ఎమోషన్ స్టోరీలన్నీ మంచి విజయం సాధించినవే. ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఔను వాళ్లిద్దరు ఇష్టపడ్డారు, అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి, వెంకీ, నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్ లాంటి చిత్రాలు అప్పట్లో ఎలాంటి విజయాలు సాధించాయో తెలిసిందే. రవితేజ కెరీర్‌లో బ్లాక్ బస్టర్లు ఇవన్నీ. కుటుంబ అనుబంధాలకు లవ్‌ను జోడించి తెరకెక్కించిన చిత్రాలు.

అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడం ఒక ఎత్తైతే ప్రత్యేకించి ఫ్యామిలీ ఆడియన్స్‌కు కనెక్ట్ అవ్వడం మరో ఎత్తులా నిలిచాయి. అలాగే కిక్, రాజా ది గ్రేట్‌లాంటి సినిమాలు కూడా చక్కని విజయాలు అందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సక్సెస్ సెంటిమెంట్ భర్త మహాశయులకు విజ్ఞప్తి విషయంలోనూ రిపీట్ అవుతుందని టీమ్ సహా అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. మరి ఆ నమ్మకాలు నిలబడతాయా? లేదా? అన్నది రిలీజ్ తర్వాత తేలుతుంది. ఈ చిత్రాన్ని జనవరి 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే.

# స్టార్ యాక్టర్స్‌కి ఉన్న పవర్ అలాంటిది



స్టార్ యాక్టర్స్‌కి ఉండే పవర్ గురించి మరొకసారి ఓజీ డైరెక్టర్ సుజీత్ గుర్తు చేశారు.. ఒక షాట్ స్టార్ యాక్టర్ చేతిలోకి పడింది అంటే ఎలాంటి సన్నివేశమైనా సరే దానికి ఊహించని పాపులారిటీ లభించాల్సిందే. అలా ప్రయోగం చేసి ఒక షాట్‌కి ఊహించని క్రేజ్ తీసుకొచ్చారు సుజీత్. మరి అసలు విషయం ఏమిటంటే.. షార్ట్ ఫిలిమ్స్ తో కెరియర్ మొదలుపెట్టి.. ఆ తర్వాత దర్శకుడిగా తనకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకున్నారు.. ప్రభాస్‌తో సాహో.. పవన్ కళ్యాణ్‌తో ఓజీ సినిమాలు చేసి పాన్ ఇండియా డైరెక్టర్‌గా పేరు దక్కించుకున్న ఈయన.. తాజాగా 2009లో తాను తీసిన ఒక షార్ట్ ఫిలింలోని షాట్‌ను పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన ఓజీ సినిమాలో పెట్టానని.. ఆ లఘు చిత్రంలోని షాట్‌కి ఇప్పటికి తక్కువ వ్యూస్ ఉన్నాయి అని.. అదే సినిమాలో చూసిన వారంతా వావ్ అంటున్నారు అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాదు స్టార్ యాక్టర్స్‌కి ఉన్న పవర్ అలాంటిది అంటూ తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. సుజీత్ మాట్లాడుతూ ఓజీ సినిమా షూటింగ్‌కి ముందే నేను డెమో షూట్ చేశాను.. ఆ ఫుటేజ్ నిడివి 2:35 గంటలు. ఆ డెమో కారణంగానే నేను సినిమా షూటింగ్ కూడా త్వరగా పూర్తి చేయగలిగాను.. ఏది ఏమైనా ఎలాంటి గుర్తింపు దక్కని ఒక షాట్‌ను స్టార్‌తో తెరకెక్కించడం వల్ల దాని స్థాయి పెరిగిపోయింది అంటూ తెలిపారు. ఇకపోతే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్ ఫ్లిక్స్ వేదికగా ఈ సినిమా ఓటీటీలో ప్రదర్శితం అవుతోంది. ఇకపోతే సుజీత్ చెప్పిన ఆ షాట్ ఏంటో కాదు నీటిలో హీరో అడుగుపెట్టడం .. ఆ రిఫ్లెక్షన్‌ను హైలెట్ చేస్తూ నటుడి వైపు కెమెరాను ఫోకస్ చేయడం చూడవచ్చు.. అందుకు సంబంధించిన వీడియోలు, కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. సుజీత్ విషయానికి వస్తే.. తొలిసారి రన్ రాజా రన్ అనే చిత్రం ద్వారా దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఇకపోతే సినిమాల్లోకి రాకముందు చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేసిన ఈయన.. ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టి, తన అభిరుచిని చాటుకుంటున్నారు. 1990 అక్టోబర్ 25న ఆంధ్రప్రదేశ్ అనంతపురంలో జన్మించిన ఈయన.. ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రుడు అయ్యాడు..తన మొదటి సినిమాను పక్కన పెడితే.. రెండు, మూడవ చిత్రాలను ఏకంగా స్టార్స్‌తో తెరకెక్కించడం నిజంగా ప్రశంసనీయమని చెప్పవచ్చు. ప్రస్తుతం సుజీత్ తన తదుపరి చిత్రంపై ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే..

# హిట్లకంటే నిలదొక్కుకోవడమే గొప్పది : కిరణ్ అబ్బవరం



ఆది సాయికుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం "శంబాల" ఈ నెల 25న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హీరో కిరణ్ అబ్బవరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేదికపై కిరణ్ అబ్బవరం మాట్లాడిన మాటలు శంబాల టీమ్‌కు మరింత ధైర్యాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం, ఆది తండ్రి సీనియర్ నటుడు సాయి కుమార్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆది సాయి కుమార్ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఆయనకు బెస్ట్ విశెస్ తెలిపారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, "శంబాల మూవీ గురించి ప్రతి ఒక్కరూ పాజిటివ్‌గా మాట్లాడుతున్నారు. ఆది అన్నకు ఈ సినిమా పెద్ద హిట్ ఇవ్వాలి" అన్నారు. అలాగే తన కెరీర్‌లో సాయి కుమార్ పాత్రను గుర్తు చేస్తూ, "ఇండస్ట్రీలో నాకు దగ్గరగా తెలిసిన పెద్ద హీరో సాయి కుమార్ గారే. ఆయన నా 'ఎస్ ఆర్ కల్యాణమండపం' సినిమాలో నటించడం నా కెరీర్ గ్రోత్‌కు చాలా ఉపయోగపడింది" అని చెప్పారు. అంతేకాదు, "ఆ సినిమా ఆయన లేకుండా ఎలా ఉండేదో నాకు తెలియదు. అప్పటి నుంచి నా ప్రతి సినిమాకు సాయి కుమార్ గారు నన్ను ఎంకరేజ్ చేస్తూనే ఉన్నారు" అని తెలిపారు. సాయి కుమార్ చెప్పిన మాటలు తన జీవితానికి మార్గదర్శకంగా మారాయని చెబుతూ, "సక్సెస్, ఫెయిల్యూర్ కాదు.. క్రమశిక్షణే ముఖ్యమని ఆయన చెప్పిన మాటలు నా కెరీర్‌లో చాలా ఉపయోగపడ్డాయి" అన్నారు. సాయి కుమార్ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ, "సాయి గారు ఇండస్ట్రీలో అందరూ బాగుండాలని కోరుకునే మనసున్న వ్యక్తి. అందుకే ఆయన పిలిస్తే అందరూ ఈవెంట్స్‌కు వస్తారు" అని కిరణ్ అన్నారు. ఆది సాయి కుమార్ కెరీర్ గురించి మాట్లాడుతూ, "ఆది అన్న 'ప్రేమ కావాలి' సినిమా టైమ్‌లో నేను బీటెక్ చేస్తున్నాను. ఆ సినిమా పాటలకు డ్యాన్స్ చేయని స్టూడెంట్ ఉండేవాడు కాదు" అని గుర్తు చేసుకున్నారు. అలాగే, "దాదాపు 14 ఏళ్లుగా ఆది అన్న కంటిన్యూగా ఎఫర్ట్స్ పెట్టి సినిమాలు చేయడం చాలా పెద్ద విషయం.

హిట్లు కొట్టడం ఒకెత్తు అయితే, ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం మరో ఎత్తు" అన్నారు. చివరగా, "శంబాల మూవీ పెద్ద సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ తన స్పీచ్‌ను ముగించారు. కిరణ్ అబ్బవరం మాటలతో శంబాల టీమ్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఈ సినిమా ఆది సాయి కుమార్ కెరీర్‌కు మరో మంచి మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# చిరు ఆ ఇద్దరిలో ఎవరితో స్టార్ట్ చేస్తాడు?



ఈ ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని అందరిని ఆశ్చర్యపరిచిన అనిల్ రావిపూడి ఇదే ఫార్ములాని పాటిస్తూ మరో సినిమాతో 2026 సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాడు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో అనిల్ రావిపూడి మన శంకరవరప్రసాద్ గారు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ 2026 సంక్రాంతికి భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది.

ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత చిరు మరింత స్పీడుగా రెండు భారీ ప్రాజెక్ట్‌లని సెట్స్ పైకి తీసుకురావడానికి రెడీ అవుతున్నాడు. అందులో ఒకటి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్ కాగా మరొకటి బాబి మూవీ. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల నేచురల్ స్టార్ నాని హీరోగా భారీ పాన్ ఇండియా మూవీ ది ప్యారడైజ్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నానిని డిఫరెంట్ యాంగిల్‌లో ప్రజెంట్ చేస్తున్న ఈ మూవీపై ఇప్పటికే అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. సికింద్రాబాద్‌లోని ఓ రెడ్ లైట్ ఏరియా నేపథ్యంలో సాగిన హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన ఆయన ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఇప్పటికే హాట్ టాపిక్‌గా మారిన ఈ ప్రాజెక్ట్ తరువాత శ్రీకాంత్ ఓదెల ..మెగాస్టార్ చిరంజీవితో ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతుండటంతో తను చిరుని ఎలా ప్రజెంట్ చేయబోతున్నాడో అనే ఆసక్తి అందరిలోనూ మొదలైంది. అంతే కాకుండా ఈ ప్రాజెక్ట్‌ని హీరో నాని స్వయంగా నిర్మించబోతుండటం మరింత హైప్‌ని క్రియేట్ చేస్తోంది. నానితో కలిసి సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి సుధాకర్ చెరుకూరి పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళుతుందని, శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం ది ప్యారడైజ్ ప్రాజెక్ట్‌లో బిజీగా ఉంటూనే చిరు మూవీకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నాడని, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక చిరు ప్రాజెక్ట్‌పై ఫోకస్ పెడతాడని వెల్లడించారు. అయితే ఇదే సమయంలో చిరుతో బాబి చేయాలనుకుంటున్న మూవీ కూడా పట్టాలెక్కబోతోందని తెలిసింది. అయితే ఈ రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లలో చిరు దేనికి ముందు ప్రాధాన్యం ఇస్తాడో.. ఏ డైరెక్ట్ మూవీని ముందు స్టార్ట్ చేస్తాడో వేచి చూడాల్సిందే.

# సైన్స్ ఫేయిర్స్ విద్యార్థుల సృజనాత్మకతకు వేదికలు

**- సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాశీస్సులు**
**- విద్యార్థుల్లోని ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు**
**- యువ మేధావులందరినీ ఒకేచోట చూడటం చాలా సంతోషంగా వుంది**
**- పల్లిపాడులో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సైన్స్ ఫెయిర్స్ అనేది విద్యార్థులలోని క్రియేటివిటి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసే గొప్ప వేదికలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇందుకూరు పేట మండలం పల్లిపాడు డైట్ కలశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె సివి రామన్ చిత్రపటానికి ఆమె పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా వ్యాప్తంగా 366 స్కూల్స్ నుంచి వచ్చిన యువ మేధావులందరినీ ఒకే చోట చూడటం చాలా సంతోషంగా వుందన్నారు. విద్యార్థులు రూపొందించిన పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంలో నీటి పొదుపు, కాలుష్య నివారణ, పునరుత్పాదక ఇంధనం తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి తెలుసుకొని ఆమె ప్రశంసించారు.

ఈ ప్రాజెక్టుల వెనుక విద్యార్థుల కృషితో పాటు, వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల శ్రమ ఎంతో ఉం దన్నారు. విద్యార్థుల్లోని ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు. సర్ సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తల స్ఫూర్తిగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప గొప్ప ఆవిష్కరణలకు పునాది కావాలని ఆమె ఆశీస్సులు అందచేశారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో బహుమతి రావచ్చు, రాకపోవచ్చు కానీ ఆ ప్రయోగాన్ని రూపొందించే క్రమంలో విద్యార్థులు నేర్చుకున్న విషయం చాలా విలువైనదన్నారు. అబ్దుల్ కలాం గారు చెప్పినట్లుగా.. కలలు కని వాటిని సాకారం చేసుకునే క్రమంలో విద్యార్థుల మేధస్సు దేశాభివృద్ధికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. పల్లిపాడు డైట్ కళాశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజి రావు, ఎంఇఒ సునీల్, ఎంఎస్ఎంఇ రాష్ట డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, బెజవాడ వంశీకృష్ణారెడ్డి రాష్ట చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య మరియు స్థానిక నాయకులు వెంకట రమణయ్య పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 'ట్యాలీ ప్రైమ్ – జీఎస్‌టీ' వర్క్‌షాప్ ప్రారంభం








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని పర్యాటక నిర్వహణ మరియు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో "ట్యాలీ ప్రైమ్‌తో జీఎస్‌టీ అనుసరణ మరియు వ్యాపార లెక్కల నిర్వహణ" అనే అంశంపై ఐదు రోజుల ప్రాయోగిక (హ్యాండ్స్-ఆన్) వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ప్రాయోగిక నైపుణ్యం అవసరం: వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు**

ఈ సందర్భంగా వి.సి. మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో వాణిజ్య విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. "ట్యాలీ ప్రైమ్ వంటి సాఫ్ట్‌వేర్‌లపై పట్టు సాధిస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకే ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

నిపుణుల ప్రసంగాలు – కీలక అంశాలు

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నిపుణులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు: డి. సింహాద్రి (డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్): జీఎస్‌టీ వ్యవస్థ ద్వారా ఆర్థిక పరిపాలనలో పారదర్శకత పెరిగిందని, వ్యాపార లావాదేవీలను ఖచ్చితంగా నమోదు చేయడంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు.

సి.సత్యనారాయణ రావు (చార్టర్డ్ అకౌంటెంట్): కార్పొరేట్ రంగంలో అకౌంటింగ్ నిపుణులకు ఉన్న డిమాండ్‌ను వివరిస్తూ, నిరంతర అభ్యాసం ద్వారానే ఈ రంగంలో రాణించగలరని తెలిపారు.

సిహెచ్.చాముండేశ్వరి (ఫైనాన్స్ ఆఫీసర్): ఆర్థిక క్రమశిక్షణే సంస్థల విజయానికి మూలమని, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి కూడా ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

సమన్వయం మరియు నిర్వహణ

ఈ వర్క్‌షాప్‌కు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ అధ్యక్షత వహించగా, డాక్టర్ కోట నీల మణికంఠ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగ అధిపతి డాక్టర్ పి.సుజాత, ఆచార్య కె వి ఎస్ యాన్ జోహార్ బాబు, డాక్టర్ ఎం.త్యాగరాజు, యం.విక్రం కుమార్, డాక్టర్ సి.ఎల్లయ్య, డాక్టర్ పి బి.సుచరిత, డాక్టర్ యం. గురవయ్య, తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్‌వేర్‌పై పూర్తి స్థాయిలో ప్రాయోగిక అవగాహన కల్పించనున్నారు.

# ఇరిగేషన్ ఎస్ఈ దేశీ నాయక్, మేనేజర్ గంగాధర్ రెడ్డికి కాకాని హెచ్చరిక

**- ఇరిగేషన్ బిల్లుల మంజూరులో ఇరిగేషన్ ఎస్ఈ దేశీ నాయక్, మేనేజర్ గంగాధర్ రెడ్డి అవినీతి పేట్రేగిపోయిందని కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశీ నాయక్ ఒకటే గుర్తుపెట్టుకో... రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నీ ఆస్తి గంగాధర్ రెడ్డి ఆస్తి మొత్తం అమ్మి అయిన...మీరు చేసిన అవినీతి లెక్కను సరిచేసి కక్కిస్తాం...వందల కోట్లను దోచుకోవడం కాదు....సోమిరెడ్డి అండ చూసుకొని అవినీతి సొమ్మును ఇష్టం వచ్చినట్టు మేస్తున్నారు...రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిమ్మల్ని మాత్రం వదిలేది లేదు....

# పేదలకు అండగా కూటమి సర్కార్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పేదల కన్నీళ్లు తుడిచి వారి కష్టాల్లో అండగా ఉండడమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి సర్కార్ పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డుకు చెందిన బాధిత లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా శనివారం ఎంవీపీలో ఉన్న నివాసం వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో గంటా నూకరాజు పాల్గొని సిఎం రిలీఫ్ ఫండ్ యొక్క వివరాలను లబ్ధిదారులకు తెలియజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి సర్కార్ సామాన్యుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అందుకు ఉదాహరనే నేడు అందించిన సిఎం రిలీఫ్ ఫండ్ అని అన్నారు. బోయవీదికి చెందిన కాసరపు అచ్చియ్యమ్మకు 1,07,000 రూపాయలు, కొక్కిరి జంపయ్యకు 32,000 రూపాయలు, ఆడిదం అంజనీకుమార్‌కు 25,000లు చెక్కులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించామని అన్నారు. ఆరోగ్యసమస్యలు ఎవరికైనా తప్పవని కానీ పేదల కుటుంబాల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు ఆ యొక్క కుటుంబాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు. ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తర్వాత వారియొక్క కష్టాలనుండి ఉపశమనం కోసం, వారికి ఆర్థికంగా అండగా నిలబడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిదంగా ఇలాంటి బాధిత కుటుంబాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేస్తున్న మేలు మరువలేనిదని అన్నారు. ఎవరైనా లబ్ధిదారుడు సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు పెడితే వెంటనే స్పందించి ఆ యొక్క వివరాలను ఎప్పటికప్పుడు అమరావతికి పంపించి పేదలకు అండగా నిలుస్తున్న శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి హృదయపూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, నాయకులు కాసరపు నాగరాజు, సంకురుభక్త జోగారావు, వాడమొదలు సత్యారావు, నెక్కెళ్ళ వెంకటరావు, అల్లిపిల్లి సతీష్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత నైతిక బాధ్యత

**- విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి : మంత్రి "కొండపల్లి శ్రీనివాస్" పిలుపు**
**- స్వచ్ఛాంధ్ర జీవితంలో భాగం కావాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**
**- ప్రభుత్వ ఐటిఐలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతీఒక్కరి నైతిక బాధ్యత అని, రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొ న్నారు. ప్రతీఒక్కరూ తమ ఇంటితోపాటు చుట్టుప్రక్కల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఆవరణలో మొక్కలను నాటారు. ఐటిఐలోని ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు నిరుపయోగ వస్తువులతో రూపొందించిన కళాకృతులను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, మంచి గాలి, చక్కని ఆహారం మనకు అందాలంటే పర్యావరణ పరిరక్షణతోపాటు, పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, ఇతర రసాయన పదార్థాల కారణంగా పరిసరాలు విషపూరితంగా మారుతున్నాయని చెప్పారు. ప్రస్తుత, భవిష్యత్తు తరాల కోసం వీటిని నివారించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం ద్వారానే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. దేశంలో యువత జనాభా ఎక్కువగా ఉందని, మన దేశానికి యువతే ప్రధాన సంపద అని పేర్కొన్నారు. తమలోని నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. కొన్ని దేశాల్లో ఐటి విద్యార్థులకంటే ఐటిఐ విద్యార్థులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మన ముందున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరవచ్చునని అన్నారు. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రతీఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. పరిశరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రజల్లో



అవగాహన పెంపొందించేందుకే ప్రతీనెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతీనెలా ఒక ముఖ్యమైన అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. వాతావరణం కల్పించే అవకాశాలు అన్న అంశంతో ఈ నెల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఐటిఐ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. త్వరలో ఐటిఐ, పాలిటెక్నికల్ విద్యార్థులకు బాగా డిమాండ్ పెరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి హాని ఏర్పడుతోందని చెప్పారు. అలాగే మితిమీరిన ఎరువుల వినియోగం వల్ల ఆహార పదార్థాలు కలుషితం అయిపోయి, వివిధ రకాల వ్యాధులు వస్తున్నాయని చెప్పారు. అందువల్ల ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ఎన్నో అవకాశాలు రానున్నాయని చెప్పారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన సూర్యరశ్మిలాంటి వాటిని వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.ఐ ప్రిన్సిపల్ టివి గిరి, జిల్లా నైపుణ్యాధికారి ప్రశాంత్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో దీర్ఘకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనికోసం అవసరమైన ప్రతిపాదనలను, పరిష్కారాలను రూపొందించాలని సూచించారు. ముందుగా జిల్లాలో రెవెన్యూ పరమైన ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక మరియు క్షేత్రస్థాయి సమస్యలు, జాయింట్ ఎల్పీఎం, 22 ఏ, దేవాదాయ శాఖ భూములు, అన్-సర్వేయిడ్ & అన్-సెటిల్డ్ గ్రామాలు, ఎస్టేట్, ఈనాం గ్రామాల సమస్యలు, ఈనాం భూములకు సంబంధించి ఉన్న న్యాయపరమైన, రెవెన్యూ చిక్కులు, ఎండీఆర్, వెబ్ ల్యాండ్, అడంగల్ రికార్డులు, వ్యవసాయ సాగు పట్టాలు, ఇళ్ల పట్టాలు, టైటిల్ డీడ్లు తదితర అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి, పరిష్కారానికి సమగ్ర నివేదికలను రూపొందించాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో వీటికి పరిష్కారాలను కనుగొనాలని, అవ్వని వాటిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ .సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.



# సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలి : సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి



**దత్తిరాజేరు, (రాజధాని వార్తలు):** సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని దత్తి రాజేరు మండలం కోమటిపల్లి ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.అప్పలనాయుడు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మీ మాట్లాడుతూ ఈ మహా సభలకు కోటిమంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే కార్మిక నాయకులు దేశం నలుమూలల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని, జనవరి 4వ తేదీన 3 లక్షల మంది కార్మికులు ఉద్యోగులతో మహా ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న కార్మికులందరూ వాళ్ళ కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నది. ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, బ్యాంకులు, ఎల్ఐసి, రైల్వే మొదలైనవి. నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజీలు, గ్యాస్ ధరలు పెంచుతున్నారు. విద్య, వైద్యం వ్యాపారం చేశారు. స్కీం వర్కర్లుకు కనీస వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మిగిలిన సమస్యలు అన్నింటి పైన ఈ మహాసభల్లో చర్చిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లెంక దాలి నాయుడు, ఆర్చి రాంబాబు, జి.ఈశ్వరరావు, ఎస్ లక్ష్మణరావు, డి బలరాము, కే రాము నాయుడు, ఎం గౌరీసు, ఎం సతీష్ ఎస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో నేరాలపై స్పెషల్ ఆపరేషన్

## - నలుగురు నిందితులు అరెస్ట్ - రూ. 58 లక్షల సొత్తు స్వాధీనం

**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నియం త్రణ చర్యలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఎస్పీ జి బిందు మాధవ్ పర్యవేక్షణలో డీఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో భాగంగా కాకినాడ పట్టణ పరిధిలో నలుగురు వ్యక్తులు అక్రమంగా డ్రగ్స్ కలిగి ఉన్నట్టు గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 6 గ్రాముల డ్రగ్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఏ1: తాళ్ళరేవు మండలం పరదేశమ్మ పేటకు చెందిన మల్లాడి విజయకుమార్, ఏ2: తాళ్లరేవు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ప్రసింగి రాధాకృష్ణ,
ఏ3: కాకినాడ జగన్నాధపురం చెందిన మల్లాడి సతీష్, ఏ4: తాళ్ళరేవు సీతారాంపురం చెందిన పరంశెట్టి బుజ్జి వెంకట దుర్గారావులు కాజులూరు మండలం కోలంక శివారు గొప్పిరేవు వంతెన వద్ద ఉన్నారని తెలియడంతో వారిని అరెస్టు చేసినట్లు ఎస్పి బిందు మాధవ్ తెలిపారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత ఈ చెడువాటికి దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కేసులో నిందితులను కోర్టులో హాజరు పరచగా 6 రోజుల రిమాండ్ విధించినట్టు తెలిపారు. ముద్దాయిలు పాల్పడిన నేరాల వివరాలు: ముద్దాయిలు 24 చైన్ స్నాచింగ్ నేరాలు, 5 మోటార్ సైకిళ్ళ నేరాలు చేసినట్లు గుర్తించారు. ఈ రెండు నుండి చైన్ స్నాచింగ్ నేరాలలో బంగారం, 5 మోటార్ సైకిళ్ళ నేరాలలో మోటార్ సైకిళ్ళు మొత్తంగా 29 నేరాలలో రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న 452 గ్రాములు బంగారంతో పాటు సుమారు 58 లక్షల రూపాయల విలువ ఉంటుందన్నారు. ఈ ముద్దాయిలను చోరీ చోత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్స్ జి నర్సింగరావు, వివి నారాయణరెడ్డి, పివి రమణ, పీసీలు ఏ చంద్రశేఖర్, ఎం శివప్రసాద్, బి శ్రీనివాసరావు, జివి రమణ, ఎన్ శ్రీనివాసరావు, వైజిఎస్ఎన్ మూర్తి, పి గోవిందరాజులు, హెూంగార్డు వి శివ, ఐటి కోర్స్ సిఐ డి దుర్గా శేఖర్ రెడ్డి, పిసి పి నూకరాజు, పిఎస్ఎంఎ స్వామి, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ ఇన్స్పెక్టర్



# బాల్య వివాహాలను నిర్మూలించాలి

## - ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పుదాం : ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ

**గంట్యాడ, (రాజధాని వార్తలు):** బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా నా రామవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో సూపర్వైజర్ అనురాధ ఆధ్వర్యంలో శనివారం బాలివివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మరియు స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహం చేసుకోవడం వలన ఆరోగ్యం క్షీణిస్తుంది అన్నారు. పేదరికం లేకుండా ప్రయత్నం చేయాలి. తద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలగాలన్నారు. మూఢ నమ్మకాలు లేకుండా ఉండాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు వివాహం జరిగితే రక్తహీనత కలిగి ప్రాణం పోయే ప్రమాదం ఉందన్నారు. బాల్యవివాహాలు జరిగితే స్పందించాలని అసలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల ద్వారా బాల్యవివాహాలు నిరోధించడం కోసం బాల్యవివాహరహిత ప్రోగ్రాం నవంబర్ 27 నుండి ఇప్పటికే అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు 2006 మార్చి 8వ వరకు ఈ ప్రోగ్రాం జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించబడినని వివాహాలు చట్టం 2006 లో అమలులోకి వచ్చిందని తెలిపారు. పిల్లలకు గుడ్ టచ్ బ్యాక్ టచ్ కోసం వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు యశోద మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనర్ధాలు జరుగుతాయని అందువలన ఎవరు బాల్య వివాహాలు చేసుకోకూడదు అన్నారు. పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పాలని విద్యార్థులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ గణిత దినోత్సవం 2025 @ సీతం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (SITAM)లో "భవిష్యత్ దృష్టితో ప్రస్తుత కాల అనువర్తనాలలో ఇంజనీరింగ్ గణితం" అనే అంశంపై ఒక సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో *Indian Space Research Organisation (ISRO) లో శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న ఎల్.ఎన్.డి.వినయ్ కుమార్, ఇంజనీరింగ్ విద్య, పరిశోధన మరియు ఆధునిక అనువర్తనాలలో ఇంజనీరింగ్ గణిత ప్రాముఖ్యతపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు గణితం ఎందుకు అవసరమో వివరించారు. ఫిజిక్స్ ఆధారిత మోడలింగ్, పరిశోధన, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ సమస్యల పరిష్కారాలలో గణిత పాత్రను హైలైట్ చేశారు. కాల్క్యులస్, ఆప్టిమైజేషన్, లీనియర్ ఆల్జీబ్రా, ప్రాబబిలిటీ మరియు స్టాటిస్టిక్స్ వంటి మూలాంశాలు విద్య, పరిశోధన మరియు ఉత్తమ ఇంజనీరింగ్ కెరీర్లకు పునాది అని వివరించారు. ఈ సందర్భంగా SITAM విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించబడింది మరియు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి, హెచ్‌బిఎస్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వమిత్వ సాంకేతికతతో పంచాయితీల ఆర్థిక పరిపుష్టికి అవకాశం

## - జడ్పిటిసి గార తౌడు, ఎం.పీ.పీ బెల్లాన జ్ఞానదీపిక





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్వమిత్వ సాంకేతిక పంచా యితీల ఆర్థిక పరిపుష్టికి దోహదకారి అవుతుందని, గ్రామ పం చాయతీలు సొంత ఆదాయ వనరులను మెరుగుపరుచుకుంటూ, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అన్నారు. స్వమిత్వ టెక్నాలజీస్ ఉప యోగించి గ్రామ పంచాయతీలు సొంత వనరుల ఆదాయాన్ని మెరుగు పరచుకోడానికి వ్యూహాలపై పాత ఎంపీడీవో కార్యాల యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ, పంచాయతీలు సొంత ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో డోల శంకర్ రావు, సూపరింటెండెంట్ పుష్పలత, పంచాయతీ కార్యదర్సులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్‌లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ నగరంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా శనివా రం ఉదయం పరిశీలించారు. నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి ఆమె రేచర్ల పేట ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనిషా నగరంలో రోజువారీగా చేపడుతున్న పారిశుధ్య పనులు, డ్రైనేజీ శుభ్రపరిచే విధానం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన పొందారు. నగరంలో ప్రతిరోజు నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాల వివరాలను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్ ఆమెకు వివరించారు. అనంతరం డైరీ ఫార్మ్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సందర్శించారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, అందిస్తున్న సేవల వివరాలను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ ఆమెకు తెలియజేశారు. ఈ పర్యటనలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ధ్యానంతో మానసిక, శారీరక ప్రశాంతత

## - ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం - బ్రహ్మకుమారిల 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ధ్యానం జ్ఞాన శక్తిని పెంపొందించడమే కాకుండా మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుందని ఆంధ్ర యూనివర్సిటీ యోగ డైరెక్టర్ భాను కుమార్ అన్నారు. శనివారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రజా పిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన భానుకు మార్ మాట్లాడుతూ ధ్యానంతో ఆత్మ పరిశీలన అంతర్గత ప్రశాం తత చేకూరుస్తుంది అన్నారు. శారీరక ఆరోగ్య విషయంలో రక్తపోటు నియంత్రించడంతోపాటు నాణ్య తతో కూడిన నిద్రకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. హార్మోన్ల క్రియాశీలత అరికట్టి భావోద్వేగాల తరంగాలు మార్పు చేసి ప్రశాంతత విశ్రాంతిని చేకూరుస్తుంది అన్నారు. ప్రముఖ సైకాల జిస్ట్ యోగ శిక్షకులు బికే వెంకటరావు మాట్లాడుతూ ధ్యానం వల్ల ఎన్నో లాభాలు చేకూరుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని చేర్చుకోవాలన్నారు. ప్రజా ప్రతి బ్రహ్మకుమారిస్ విశ్వవిద్యాలయం ప్రతినిధి రామేశ్వరీ మాట్లాడుతూ రాజయోగతో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతంగా ఉండవచ్చునున్నారు. ధ్యానం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవనాన్ని గడిపేందుకు అవకాశం ఉందన్నారు. సర్వ మానవాళి మానసిక శారీరక ఆరో గ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవర్చుకోవాల న్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు యోగ శిక్షకులు సన్యాసిరావు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్. బ్రహ్మకుమారిల ప్రతినిధులు సోమేశ్వరి అపరంజి తదితరులంతా పాల్గొని బ్రహ్మ కుమారిస్ రూపొందిం చిన 2026 నూతన వార్షిక క్యాలెండర్



# 48వ వార్డు ప్రజలకు పది రోజులు ముందుగా నూతన సంవత్సర వెలుగులు తెచ్చిన గంకల

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 48వ వార్డు కొండ వాలు ప్రాంతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని 48వ వార్డు కార్పొరే టర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ జిల్లా కలెక్టర్, జీవీ ఎంసీ కమీషనర్, జీవీఎంసీ మేయర్, ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు పలుమార్లు వినతులు చేశారు. గంకల కవిత అప్పారావు యాదవ్ పిర్యాదుపై అధికారులు స్పందించి గతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేసి హై మాస్ట్ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన వీధి దీపాల హామీ మేరకు శనివారం వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు రింగ్ పోల్స్‌కు హైమోస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఉద యం నుంచి కార్మికులతో కలిసి మధ్యాహ్నం భోజనం విరామం లేకుండా కార్మికులతో రాత్రి వరకు ఉండి వార్డులో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు నూతన సంవత్సర వెలుగు లను ముందుగానే అందించారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డు అంతా కొండ ప్రాంతం కావడంతో చీకటి ప్రదేశం నెలకొంటుందని, ఈ చీకటి ప్రదేశంలో ఆకతాయిల ఆగడాలు పెరుగుతున్నాయని, నిత్యం దొంగత నాలు జరుగుతున్నాయని పలుమార్లు కలెక్టర్, జీవీఎంసీ కమీష నర్, జీవీఎంసీ మేయర్, ఏపీఈపీడీసీఎల్ సీఎండిలకు వార్డులో నూతన రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని వినతి అందజే యడం జరిగిందని, ఇదే విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చిం చడం జరిగిందన్నారు. పలుమార్లు అందించిన వినతులపై జీవీఎంసీ కమిషనర్, మేయర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి వార్డులో ఏడు రింగ్ పోల్స్ కేటాయించడం జరిగిందని, వాటికి ఈరోజు నూతన హైమాస్టూ వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నూతన రింగ్ పోల్స్, హై మాస్ట్ వీధి దీపాలు ఏర్పాటు పట్ల గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి ఫలించిందని, వార్డులో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషితో నూతన వెలుగులు వెలగడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 29వ వార్డులో జగనన్న జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జనహృదయనేత జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు 29వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు పీతల వాసు & రాష్ట్ర యువజన కార్యదర్శి కనకల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ తో కలిసి ముందుగా కేక్ కటింగ్ చేసి కార్యకర్తలు అభిమానులు మధ్య జననేతకు శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం పేదలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పార్టీ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా నరనరాల్లో అభిమానాన్ని నింపుకున్నారని అన్నారు. పీతల వాసు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు దక్షిణ నియోజకవర్గంలో ముందస్తుగా ప్రారంభమయ్యాయన్నారు. నేడు దక్షిణ నియోజకవర్గంలో అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సంబరాలు వాడ వాడల ఘనంగా నిర్వహించనున్నట్లు వాసుపల్లి తెలిపారు. ఇప్పటికే జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హోర్డిం గులు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావర ణం నెలకొన్ననున్నదని చెప్పారు. ఆయన జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వాసుపల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో బెవర మహేష్ సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్, గుమ్మడి చంద్రమౌళి, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ, అరుగుల రాజ్ కుమార్, ఆర్టిఐ జిల్లా సెక్రటరీ, అడప శివ, తమ్మినేని శ్రీను,సిటీ యూత్ సెక్రటరీ, ఎలమంచిలి సంతోష్, సిటీ యూత్ సెక్రటరీ, 29వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిటీ మహిళా జనరల్ సెక్రటరీ, బొండాడ వెంకటరావు, బీసీ సెల్ ప్రెసిడెంట్, కొయ్య చిన్ని, ఉరికిరి శివ పండు, ఇల్లిపిల్లి శ్రీనివాస్, సారిపల్లి రమనేశ్వరరావు, నీలాపు లక్ష్మి, లంకె మహే శ్వరి, మేడిశెట్టి రూప, బోర వెంకటలక్ష్మి, ఫైబోటి శివ, సతీష్, పడాల సూర్య, కోట ఆనంద ప్రసాద్, బొడ్డు ధనరాజ్, సారిపిల్లి శివ, వడ్డాది శివ, చందక భాస్కరరావు, కరీం, గండివలస పెంటయ్య, పీతల వినయ్, గొల్ల గాని మధు, ఆబోతుల వెంకట రమణ, మేడపాటి సుబ్బారెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. 29వ వార్డు నాయకులు చంద్రమౌళి, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం : డిప్యూటీ డి.ఈ.ఓ మోహన్ రావు

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశు భ్రతకు ప్రాధాన్యతనివ్వాలని బొబ్బిలి డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి కే.మోహన్ రావు అన్నారు. శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ముస్తాబు, స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు బొబ్బిలికి చెందిన ఎన్నారై అందజేసిన లైబ్రరీ పుస్తకా లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేపట్టారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ విద్యలో ప్రగతి సాధిం చగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ – 2 బి.సాయి చక్రధర్, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్ కుమార్ ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan